క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ నాగారం: నగరంలోని సీతారాం నగర్ తర్పనెంబర్ 28 పద్మశాలి సంఘం నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెంటి దేవిదాస్, ఉపాధ్యక్షుడిగా గూట్ల శ్రీనివాస్, కోశాధికారిగా గుండా సురేందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మెరుగు లక్ష్మీనారాయణ, గజం గంగాధర్, ఎల్లా దాస్, పోతు నారాయణ, కిషన్, ఆడెపు గోపి, శేఖర్, ముఖేష్ ఉన్నారు.

మంచిప్ప వీడీసీ..



వెంకట్రాం నాయక్, శ్రీనివాస్

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామాభివృద్ధి కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అ ధ్యక్షుడిగా బానోత్ వెంకట్రాం నాయక్, ప్రధానకార్యదర్శిగా గుండుగుల శ్రీనివాస్ (రైటర్)గా ఎన్నికయ్యారు. అనంతరం గత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవూరు నరేష్‌రెడ్డి, దేవదాస్ నాయక్ నుంచి వారు బాధ్యతలు స్వీకరించారు. వీడీసీ ప్రతినిధులు జగదీశ్ యాదవ్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారంలో ప్రభుత్వ ఉపాధ్యాయు లు ఆదివారం గ్రామానికి చెందిన ని రుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జల్లపురం భాస్కర్, దొడ్ల శ్రీనివాస్, మాక్లూర్ భూమయ్య, రాజేశ్వర్‌రెడ్డి, రాయిడి ప్రశాంత్ తదితరులున్నారు.

అంకాపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ కవాతు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రాథమిక శిక్షావర్గ కార్యక్రమం కొనసాగుతోంది. ఏడురోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమంలో ఆదివారం స్వయం సేవకులతో పద సంచలనం కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్వయం సేవకులు దేశభక్తి నినాదాలతో గ్రామంలో కవాతు నిర్వహించారు. నగర సంఘ చాలక్ పోల్కం నారాయణ, నగర కార్యవాహ రాజ్ కుమార్, సహ కార్యవాహ బాలనంద్, వ్యవస్థా ప్రముఖ్ దయా సాగర్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

నిత్యం ధ్యానం చేయాలి



పెర్కిట్(ఆర్మూర్): ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా నిత్యం ధ్యానం చేయాలని పిరమిడ్ మాస్టర్ మిట్ట మనోహర్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం పీఎస్‌ఎస్‌ఎం నవనాథపురం కమిటీ, వీడీసీ ఆధ్వర్యంలో ధ్యానాత్మ జ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ.. జీవ హింస చేస్తూ మాంసాహారం భుజించడం మహాపాపమన్నారు. అనంతరం గ్రామంలో 500 మంది ధ్యానులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సాయి కృష్ణారెడ్డి, తిరుమల గంగారాం, నల్ల గంగారెడ్డి, బొడ్డు దయానంద్, మామిడి లక్ష్మారెడ్డి, మల్యాద్రి, ఇస్సాపల్లి చిన్నయ్య, పులి రాజుగౌడ్, నాగంపేట శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్ అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని బీటీనగర్‌లోని 72,79 పోలింగ్ బూత్‌లతో సభ్యత్వం నమోదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్యానికి మించి పార్టీ సభ్యత్వాలు చేయాలన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, నాయకులు పసులోటి గోపి కిషన్ పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



నగరంలోని వినాయక్‌నగర్ బైపాస్ రోడ్డులో ఆకట్టుకుంటున్న హిందూవాహిని మండలి విగ్రహం



నగరంలోని ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ కార్యాలయం ఆవరణలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ అవతారంలో దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా పలు దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు. అలాగే పలు గ్రామాల్లో అన్నదానాలు ఏర్పాటు చేశారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో ప్రజలు బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. సిరికొండ మండలకేంద్రంలో వివిధ మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిని మండప సెట్టింగ్‌లు ప్రజలకు ఆకట్టుకుంటున్నాయి. జిల్లాకేంద్రంలో వివిధ రూపాల్లో కొలువుదీరిన అమ్మవారి విగ్రహాలను ప్రజలు భక్తితో కొలిచి, పూజలు నిర్వహిస్తున్నారు.



లలితాశ్రమంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు



దుబ్బాకలో..



సిరికొండలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు




అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



దుబ్బాకలో అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు



నగరంలోని పెద్ద రాంమందిరంలో..







సిరికొండ మండల కేంద్రంలో ఆకట్టుకుంటున్న దుర్గామాత మండపాలు



నగరంలోని ఆర్టీసీ కాలనీలో రూ.1.50లక్షల నగదుతో అలంకరణ



సుద్దపల్లిలో బోనాలను ఊరేగిస్తున్న భక్తులు



నగరంలోని గోనెరెడ్డి సంఘంలో..

దళితుల అభివృద్ధికి కృషి

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: దళితుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో దళిత మేధావుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. దళితులు ఆది హిందువులని అన్నారు. రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్ దేశ ప్రజలందరికీ ఆదర్శమన్నారు. బీజేపీ అంబేడ్కర్ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని చెప్పారు. ప్రధాని మోదీ ఢిల్లీలో అంబేడ్కర్ పేరుతో స్మారక భవనాన్ని నిర్మించారని గుర్తు చేశారు. మిగతా పార్టీలు దళితులను ఓటు బ్యాంక్‌గా చూస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సాయివర్ధన్, బట్టు రాఘవేందర్, సందీప్, సాయినాథ్, కిరణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

ఉత్తమ సేవా అవార్డుల ప్రదానం



సుభాష్‌నగర్: ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఆదివారం బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో 8వ జాతీయ వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ సేవలు అందించిన విద్యుత్‌శాఖ ఉద్యోగులకు ఉత్తమ సేవా అవార్డులను ప్రదానం చేశారు. జిల్లా నుంచి నగరానికి చెందిన అసిస్టెంట్ లైన్‌మెన్ శీనయ్య, సురేష్‌కుమార్ ఉత్తమ సేవా అవార్డులను అందుకున్నారు. వీరికి టౌన్ డీఈ సురేష్, ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, ఏఈలు సుమిత, నగేష్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అవార్డులను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు రాధాకృష్ణ అందజేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగరాజు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి





తడి, పొడి చెత్తను పరిశీలిస్తున్న అధికారులు.. సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ మకరందు

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్మికులు చెత్తను సేకరించే సమయంలోనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నగర శివారులోని డంపింగ్‌యార్డును ఆదివారం ఆయన పరిశీలించారు. యార్డులో చెత్త వేరుచేసే విధానాన్ని పరిశీలించారు. తడిచెత్త, పొడి చెత్తను వేర్వేరుగా చేయాలని సూచించారు. ఇంటింటికీ తిరుగుతూ చెత్త సేకరించేవారు తగిన జాగ్రత్తలు పాటించాలని డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ తెలిపారు. మున్సిపల్ సిబ్బంది నటరాజ్‌గౌడ్, సునీల్ కుమార్, డంపింగ్‌యార్డు ఇన్‌చార్జి ప్రభుదాస్, జవాన్లు, ఇతర సిబ్బంది ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

జక్రాన్‌పల్లి: మండలంలోని పుప్పాలపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారిణి దేశెట్టి సన్నిత జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల సిరిసిల్లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో సన్నిత ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో ఈ నెల నుంచి 10 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాలలో జరిగే జాతీయస్థాయి పోటీలలో సన్నిత పాల్గొననున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సిరికొండ: మండలంలోని న్యావనంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2008–09 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తమకు పాఠాలు బోధించిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



న్యావనంది జెడ్పీహెచ్‌ఎస్ 2008-09 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు

ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

బోధన్: పట్టణంలోని లయన్స్ కంటి ఆస్పత్రి ఆడిటోరియంలో ఆదివారం బోధన్ ప్రైవేట్ స్కూల్స్ అండ్ కాలేజ్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్ సీఐ వెంకట నారాయణ, లయన్స్ కంటి ఆస్పత్రి వ్యవస్థాపకుడు బసవేశ్వర్ రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ పా స్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లక్ష్మి హాజరై, మాట్లాడారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌర వం ఉందన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. కొడాలి కిషోర్, దిగంబర్‌రావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు





నగరంలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న వెల్మసంఘ ప్రతినిధులు.. ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో..

నిజామాబాద రూరల్: జిల్లా కేంద్రంలోని వెల్మసంఘం ఆధ్వర్యంలో ఆదివారం అటుకుల బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్మ సంఘం జిల్లా అధ్యక్షుడు కిషోర్‌రావు, ఉపాధ్యక్షురాలు పద్మా, సెక్రటరీ సునీతల ఆధ్వర్యంలో బతుకమ్మలను పేర్చి, వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు హాజరై, ఉత్సవాలను వీక్షించారు. మహిళలు, యువతులు బతుకమ్మ ఆటలు, పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే నగరంలోని ఐద్వా సంఘం ఆధ్వర్యంలోనూ బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.



అమ్మవారికి బోనాలను ఊరేగిస్తున్న ప్రజలు

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాల్దా గ్రామంలో ఆదివారం గ్రామస్తులు మహాలక్ష్మి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు బోనాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి బోనాలు, నైవేద్యాలను సమర్పించారు. ఆలయ కమిటీ పెద్దలు, గ్రామస్తులు , మహిళలు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్నను ఆదర్శంగా తీసుకోవాలి



నిజామాబాద్ సిటీ: స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డె ఓబన్నను వడ్డెరులు ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు విడగొట్టి సాయిలు అన్నారు. జిల్లాకేంద్రంలో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వడ్డెరలకు వర్తింపజేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్ అయిన సొసైటీలకు బీసీ కార్పొరేషన్ నుంచి లోన్లు ఇవ్వాలన్నారు. పెన్షన్‌లతోపాటు రేషన్‌కార్డులు, ఇళ్లు లేని వడ్డెరలకు ఇళ్లు కట్టించాలని కోరారు. ఓబన్న వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నాయకులు పీట్ల లింబయ్య, కొల్లేపు సాయిలు, సంపంగి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్వీ నేతల ఫిర్యాదు



ఖలీల్‌వాడి: నగరంలోని ఒకటో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాపై బీఆర్‌ఎస్వీ నాయకులు ఫిర్యాదు చేశారు. బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా తప్పుడు ఆరోపణలు చేసినందుకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. నాయకులు అభిలాష్‌రెడ్డి, వంజరి ప్రశాంత్, గంగాధర్, అమన్, జశ్వంత్, పలువురు యువకులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,500	వెండి (కిలో)	96,000
22 క్యారెట్స్	72,427	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్ రిటైల్		హోల్‌సేల్ రిటైల్
టమాట	40 60	గాజరుగడ్డ	50 80
బెండకాయ	30 50	పచ్చిమిర్చి	25 50
బీరకాయ	40 60	దోసకాయ	40 60
దొండకాయ	40 60	ఆలుగడ్డ	30 50
బీర్నీసుకాయ	50 80	గోబిగడ్డ	20 40
కాకరకాయ	40 80	గోబిపువ్వు	40 60
వంకాయ	40 60	బీట్‌రూట్	45 75
పాలకూర	50 90	కరివేపాకు	50 75
మెంతికూర	60100	చామగడ్డ	50 75
కొత్తిమీర	60 90	గోరుచిక్కుడు	40 60
పుదీనా	60 90	చిక్కుడుకాయ	40 60
క్యాప్సికం	60 90		- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 10.30 చిట్టి పొట్టి(తెలుగు)-7.30 సత్యం సుందరం(తెలుగు)- 10.10
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం (తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)